క్లుప్తంగా

మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

అడ్డగూడూరు : మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్ బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పెద్దచెరువులో ప్రభుత్వం నుంచి వచ్చిన చేప పిల్లలు వదిలారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలెంల త్రివేణి , జిల్లా మత్స్యశాఖ అభివృద్ధి అధికారి రాజారాం, రెక్టర్ బోయిని ఝాన్సీ , సోమయ్య, దాసరి బాలరాజు, ఉపసర్పంచ్ రణధీర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పూలపల్లి జనార్దన్‌రెడ్డి, దాసరి బాలనర్సయ్య, కుమారస్వామి, సోమెల్లయ్య, వెంకటేశం పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

చౌటుప్పల్ : మునుగోడు ఉప ఎన్నిక సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని బీఎస్పీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ సతీష్ అన్నారు. మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలో మంగళవారం బీఎస్పీ నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రచార రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జీ శంకరాచారి, నాయకులు పల్లె లింగస్వామి, కత్తుల పద్మ, సామ్రాట్ కిరణ్, కత్తుల పరమేష్, సుభాష్, నర్సింహ్మా, శ్రీశైలం, వెంకటేష్, వినోద్, రాములు, క్రాంతికుమార్, మస్కు నర్సింహ, వెంకటేష్ పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

భువనగిరిటౌన్ : మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీను డిమాండ్ చేశారు. మంగళవారం మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్ మల్లేశం, ఉగ్గి బాలరాజ్, ప్రసాద్ ,రమేష్ ,కృష్ణ , సంపత్ కుమార్,మహేష్ , యాదగిరి, కర్ణకార్, అశోక్, భాస్కర్, మహేందర్, జంగయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

రామన్నపేట : ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయకర్త శ్రీశైల చిన్నానాయక్ అన్నారు. మంగళవారం రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరు రిజిష్టర్, రికార్డులను పరిశీలించి వార్డుల్లో పర్యటించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యసేవలను గురించి ఆరా తీశారు. ఆసుపత్రి ఆవరణలో రూ 5.50 కోట్లతో నిర్మించే అదనపు భవన నిర్మాణానికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఈ నెల 29న శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఆయనవెంట డాక్టర్ పురుషోత్తం, హెడ్‌నర్సులు రాణి, సువర్ణ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

వరద కాలువను నిర్మించాలి

రామన్నపేట : మండల కేంద్రంలోని చాకరి కుంట నుంచి వెంకటరామయ్య చెరువు వరకు వరద కాలువను నిర్మించాలని సీపీఎం మండల కమిటీ సభ్యుడు కందుల హన్మంత్ కోరారు. మంగళవారం స్థానిక సీపీఎం నాయకులు వరద కాలువను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బావండ్లపల్లి బాలరాజు, పర్శా సుదర్శన్, లెనిన్, రాసాల రమేష్, పొగాకు గోపాల్ పాల్గొన్నారు.

కఠిన చర్యలు తీసుకుంటాం

సంస్థాన్ నారాయణపురం: పవర్ లూమ్ మీద నేసిన వస్త్రాలను హ్యాండ్ లూమ్ అని సింబల్ వేస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని చెన్నై- చేనేత ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రాంతీయ కార్యాలయం ఆధికారి మనోహర్ అన్నారు. మంగళవారం పుట్టపాక గ్రామంలోని చేనేత కార్మికులకు చేనేతకు చెందిన వివిధ జీవోలు, చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చేనేత రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయం ఆర్‌జేడీ వెంకటేశం, సర్పంచ్ సామల భాస్కర్, ఉపసర్పంచ్ వర్కాల చంద్రశేఖర్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అరవేణి రాంబాబు, భావనా ఋషి, సామల విజయలక్ష్మి, మల్లేష్ పాల్గొన్నారు.

పాల కేంద్రాలు, స్వీట్ దుకాణాల్లో తనిఖీలు

భువనగిరిక్రైం: పట్టణం లోని పలు పాల కేంద్రాలు, స్వీట్ దుకాణాల్లో మంగళవారం ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ సుమన్ కళ్యాణ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి తనిఖీలు చేశారు. వారి దగ్గర నుంచి శాంపిల్స్ ను సేకరించి టెస్టింగ్ ల్యాబ్ కు పంపించారు. సేకరించిన శాంపుల్స్ కల్తీ అని తేలినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థులకు అభినందన

రాజాపేట : జిల్లా కేంద్రంలో జరిగిన 67వ స్కూల్‌గేమ్స్ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను మంగళవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బూర్గు మహేందర్ రెడ్డి, సీజీఎఫ్ కార్యదర్శి, పీడీ గవ్వల రాములు, ఉపాధ్యాయులు అభినందించారు.

జోన్ స్థాయికి ఎంపిక

మండలంలోని పాముకుంట ఉన్నత పాఠశాకు చెందిన రెడ్డబోయిన సాహితి వాలీబాల్ అండర్ 14 విభాగంలో జోన్ (ఉమ్మడి నల్లగొండ జిల్లా) స్థాయికి ఎంపికైంది. మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, పీఈటీ బీ రామ్మోహన్, పాఠశాల ఉపాధ్యాయులు సాహితిని అభినందించారు.

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

జిల్లావ్యాప్తంగా మంగళవారం చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఆత్మకూరు(ఎం): ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి



చౌటుప్పల్ : చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి



భువనగిరిటౌన్ : ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అమరేందర్‌గౌడ్



బీబీనగర్ : ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నారాయణరెడ్డి



భూదాన్‌పోచంపల్లి : చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిరస్తున్న నాయకులు



వలిగొండ : చాకలి ఐలమ్మ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు



మోత్కూరు : ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు



సంస్థాన్ నారాయణపురం : చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



గుండాల : చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తున్న ఎంపీపీ తాండ్ర అమరావతి



రాజాపేట : చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



అడ్డగూడూరు : చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మందుల సామేల్



రామన్నపేట : ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రజకసంఘం నాయకులు



యాదగిరిగుట్ట రూరల్: ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



తుర్కపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో..



భువనగిరిటౌన్ : ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్మన్, వైస్ చైర్మన్



బొమ్మలరామారం : ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ఆలేరురూరల్ : చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మున్సిపల్ కమిషనర్‌తో నేడు ఫోన్ ఇన్

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య సమస్యపై బుధవారం 'సాక్షి' ఫోన్ ఇన్ నిర్వహించనుంది. మురుగు కాల్వల నిర్మాణం, ఓపెన్ డ్రైయిన్‌లు, చెత్త పేరుకుపోవడం, ఓపెన్ ప్లాట్లలో మురుగునీరు నిల్వ ఉండడం తదితర సమస్యలపై మున్సిపాలిటీ ప్రజలు కమిషనర్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చు. మీ ప్రశ్నలకు కమిషనర్ సమాధానం ఇస్తారు.

తేది. 27-09-2023,

ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు

ఫోన్ చేయాల్సిన నంబర్ : 88868 83666



సి.శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్, మోత్కూరు

ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం నిర్వహించాలి

వలిగొండ, రామన్నపేట, ఆత్మకూరు(ఎం), గుండాల, మోటకొండూర్: వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని డీసీపీ రాజేష్‌చంద్ర అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలంలోని రాయిపల్లిలో భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా గుండాల మండల కేంద్రంతోపాటు, పాచిల్లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మండప నిర్వాహకులతో మాట్లాడారు. శోభాయాత్ర మొదలు నుంచి పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. నిమజ్జనం రోజున డీజేలు పెట్టొద్దని సూచించారు. గుండాలలో మండప నిర్వాహకులు డీసీపీని శాలువాతో సన్మానించారు. వలిగొండ మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని డీసీపీ సందర్శించి నిర్వాహకులతో మాట్లాడారు. రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం చెరువువద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. మోటకొండూర్ మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో గణేష్ ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో డీసీపీ రాజేష్ చంద్ర పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆత్మకూరు ఎస్ఐ దొమ్మేటి నాగరాజు, గుండాల ఎస్ఐ యాకన్న, పీసీలు వెంకన్న, ప్రశాంత్, వసంతకుమార్, మండప నిర్వాహకులు ఆవుల వెంకన్న, సంతోష్, సోమాచారి, అనిల్, అయిలయ్య, మధుసూదన్‌రెడ్డి, మధుకర్, శ్రవణ్, లక్ష్మారెడ్డి, లింగయ్య, అడిషనల్ డీసీపీ రవి కుమార్, రామన్నపేట సీఐ మోతిరాం, ఎస్సై ప్రభాకర్, సర్పంచ్ ఆడెపు విజయ, ఎస్సై తేజంరెడ్డి, ఆడెపు శ్రీనివాస్, భరత్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



రామన్నపేట: ఇంద్రపాలనగరం చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీసీపీ

భూదాన్‌పోచంపల్లి : గణేశ్ నిమజ్జనాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఏసీపీ మొగులయ్య అన్నారు. మంగళవారం పట్టణకేంద్రంలోని చెరువును ఆయన సందర్శించారు. అనంతరం గణేశ్ ఉత్సవ నిర్వాహకులతో మాట్లాడారు. ఆయన వెంట సీఐ మహేశ్, ఎస్ఐ విక్రమ్‌రెడ్డి ఉన్నారు.

వలిగొండ : గణేశ్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ,ఎస్సై ప్రభాకర్‌లు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన వినాయక మండపాల నిర్వాహకుల అవగాహన సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం అక్కాచెల్లెళ్ల చెరువులో గణేశ్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గీతారెడ్డి, సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, బాబు తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: గణేశ్ మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ సురేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వినాయక మండపాల వద్ద ఆర్గనైజర్‌లతో మాట్లాడి తీసుకోవాలిన్న జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఎస్సై తేజంరెడ్డి, కెక్కర్ల మధుగౌడ్, మధు తదితరులు పాల్గొన్నారు.

కులాంతర వివాహం చేసుకున్న ప్రేమికులు

భువనగిరిక్రైం: భువనగిరి పట్టణ శివారులోని రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం రాత్రి ఇద్దరు ప్రేమికులు కులాంతర వివాహం చేసుకున్నారు. వివరాలు.. భువనగిరి మండలం మన్నెవారిపంపు గ్రామానికి చెందిన బోయిని ఉప్పలయ్య పెద్ద కుమారుడు బోయిని జంకేష్, చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట్‌కు చెందిన గుణమేని జంగయ్య చిన్న కుమార్తె తేజశ్రీ ప్రేమించుకుంటున్నారు. వీరి కులాలు వేరు కావడంతో సోమవారం రాత్రి భువనగిరి పట్టణ శివారులోని రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ ఆధ్వర్యంలో కులాంతర వివాహం చేసుకున్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

తుర్కపల్లి: అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్‌నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ మోహన్‌బాబునాయక్, కానుగంటి శ్రీనివాస్, వెంకటేశ్‌గౌడ్, రఘు, పట్టునాయక్, నరేందర్‌నాయక్, భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

రాజాపేట : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నెమిల మహేందర్ గౌడ్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజ నరేష్, నాయకులు మేడిశెట్టి నరేందర్, ఎర్రోళ్ల బాబు, పాండు, నవీన్, రవీంద్రనాయక్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ అన్నారు. మంగళవారం అంగన్‌వాడీ టీచర్లు, వెల్పేర్లతో కలిసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సమస్యల వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దూపటి వెంకటేష్, జూకంటి పాల్, లక్ష్మీనారాయణ, రాజు, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, పద్మ పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : అంగన్‌వాడీ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకుమారీ అన్నారు. మంగళవారం అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దయ్యాల నరసింహ, అంజయ్య వెంకటేశం పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కూసుకుంట్లకు వినతి

చౌటుప్పల్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ ఉద్యోగులు మంగళవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఎండి.సఫియా, కె.అయిలమ్మ, జయమ్మ, అమృత, సుజాత, ఉపేంద్ర, అరుణ, కల్పన ఉన్నారు.



తుర్కపల్లి : అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

భూదాన్‌పోచంపల్లి : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బేజాడీ కుమార్ అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పగడాల శివ, సతీష్, రాచకొండ ఉదయ్, అంగన్‌వాడీ కార్యకర్తలు సునంద, వసంత, సువర్ణ, జంగమ్మ, సునిత, పావని, సుజాత, పారిజాత, ఉమారాణి పాల్గొన్నారు. అంతకుముందు సీపీఎం జిల్లా సీనియర్ నాయకుడు గూడురు అంజిరెడ్డి దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.

బొమ్మలరామారం : అంగన్‌వాడీ ఉద్యోగులపై ప్రభుత్వ మొండి వైఖరి సరికాదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజక వర్గ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య అన్నారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న సమ్మెకు మంగళవారం సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉద్యోగులు ప్రమీల, మంజుల, తేజ, కరుణ, సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్, ఎంపీటీసీ ఈదమ్మ పాల్గొన్నారు.

బీబీనగర్: అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేస్తు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, షాయిదాబేగం, ధనలక్ష్మి, శోభారాణి, పద్మ, విశాల, లక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

'పథకాలు పేదలకా.. బీఆర్ఎస్ కార్యకర్తలకా '

భువనగిరిటౌన్: రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకా, లేక బీఆర్ఎస్ కార్యకర్తలకా అని సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాల అమలులో రాజకీయ జోక్యాన్ని అరికట్టి గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలని మంగళవారం భువనగిరి రైతు బజార్ వద్ద సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దళిత బంధు, బీసీలకు ఆర్థిక సాయం, గృహలక్ష్మి పథకాల్లో బీఆర్ఎస్ నాయకుల జోక్యం పెరిగిందని, అధికారులు ఉత్సవ విగ్రహాలుగా మారారని ఆరోపించారు. రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, సిరిపంగి స్వామి, దయ్యాల నరసింహ మాయ కృష్ణ, బొల్లు యాదగిరి ,మద్దెల రాజయ్య, ఎండీ పాషా, జల్లల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.



నిరసన దీక్షలో పాల్గొన్న సీపీఎం నాయకులు

ఆలేరును రెవెన్యూ డివిజన్ చేయాలి

ఆలేరురూరల్: ఆలేరును రెవెన్యూ డివిజన్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక టీఎన్‌జీఓ భవన్‌లో నిర్వహించిన మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఆలేరు ప్రాంతానికి ఇచ్చిన హామీలు ఏఒక్కటీ నెరవేర్చలేదన్నారు. అనంతరం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొరుటూరి శ్రీనివాస్, వెంకటేష్, జహంగీర్, సంపత్, చంద్రయ్య, శ్రీశైలం, సలీం తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల పంపిణీ

భువనగిరిరూరల్: భువనగిరి మండలంలోని కూనూరు, వీరవెల్లి గ్రామాల్లో మంగళవారం ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు ప్రధాని నరేంద్ర మోదీ పేదల కోసం చేపట్టిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్ రావు, క్యాసాని శ్రీనివాస్, మట్ట ఆంజనేయులు, బుగ్గ దేవేందర్, నరేష్ నాయక్, కొత్తపల్లి శేఖర్ , నల్ల మాస కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు



మాట్లాడుతున్న శ్యాంసుందర్‌రావు

అలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

ఆలేరురూరల్ : అలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆలేరు రెవెన్యూ డివిజన్ పోరాట సాధన కమిటీ డిమాండ్ చేశారు. మంగళవారం సాధన కమిటీ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి తన వైఖరిని స్పష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నగేష్, కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం, ఆర్.జనార్ధన్, చిరిగె శ్రీనివాస్, చంద్రశేఖర్, కళ్లెపు అడవయ్య, తుంగ కుమార్, ఉప్పలయ్య, ఆంజనేయులు, గ్యార నరేష్, ఎండీ సలీం, వెంకటేష్, ఖుర్షిద్‌పాషా, కుమార్ బుడుగు జాహంగీర్, సుదర్శన్, సోమయ్య, నరేష్, వెంకటేష్, నాగరాజు, సంతోష్, రాజయ్య, ఇక్బాల్, కొమరయ్య, సత్యం పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న నాయకులు

తెలంగాణపై గవర్నర్ వివక్ష చూపించడం తగదు

మోత్కూరు :తెలంగాణపై గవర్నర్ వివక్ష చూపించడం తగదని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మర్రి అనిల్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. యూనివర్సిటీ రిక్రూట్‌మెంట్ బిల్లు, ఆర్టీసీ బిల్లు, ఇప్పుడు ఎమ్మెల్సీ ప్రతిపాదనను తిరస్కరించడం సరికాదన్నారు. సమావేశంలో బోడ శ్రీను, ప్రభాకర్, గుంటి దేవా, శైలజ, ఇంద్రజ్యోతి, ఆనందం, కె.నర్సింహ, ఆనందం, కుర్మిల్ల యాదగిరి, సోమయ్య ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

పుస్తకాల పంపిణీ

చౌటుప్పల్ : పట్టణంలోని కస్తూరి బా గాంధీ బాలికల గురుకులం విద్యార్థినులకు మంగళవారం పాలకూర్ల శివయ్యగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ పాలకూర్ల మురళి ప్రేరణ పుస్తకాలను పంపిణీ చేశారు.

ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడిగా బడేసాబ్

సంస్థాన్ నారాయణపురం: ఐఎన్‌టీయూసీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడిగా కాశిగూడెం గ్రామానికి చెందిన బడేసాబ్ రెండోసారి నియామకమయ్యారు. మంగళవారం ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

ఏపీజీవీబీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ : ఏపీజీవీబీ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంకు భువనగిరి రీజినల్ మేనేజర్ సమత అన్నారు. స్టాండ్ అప్ ఇండియా స్కీం కింద లబ్ధిదారులకు మంజూరైన కార్లను మంగళవారం స్థానిక బ్యాంకు వద్ద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజినెస్ మేనేజర్ నాగమల్లేశ్వర్‌రావు, సీనియర్ మేనేజర్ రవికాంత్, హబ్ మేనేజర్ సాయికిరణ్, ఉదయశ్రీ, పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

వలిగొండ : బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు ఏసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన బూత్ స్థాయి, శక్తి కేంద్రాల ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాగెల్లి సుధాకర్, దంతూరి సత్తయ్య, రాచకొండ కృష్ణ బచ్చు శ్రీనివాస్, డోగిపర్తి సంతోష్, కొత్త రామచందర్, మారోజు అనిల్, వెంకటేశ్ పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మోటకొండూర్: వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుదగాని హరిశంకర్‌గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం ప్రవాస్ యోజనలో భాగంగా మండల కేంద్రంలో ఆ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహలక్ష్మి, దళితులకు దళిత బంధు ఇవ్వాలని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలరెడ్డి, తిరుమలకృష్ణ గౌడ్, జోరుక ఎల్లేష్, పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, చిర్ర రవీందర్, అనంతుల పాండురంగారెడ్డి, పాల్గొన్నారు.

హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలి

భువనగిరిటౌన్ : ట్రిబుల్‌ఆర్ భూముల విషయంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయాలని కోరుతూ రాయిగిరి గ్రామానికి చెందిర రైతులు మంగళవారం అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు రవికుమార్, పాండు, దర్మష్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై చేరికలు

యాదగిరిగుట్ట: సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం తుర్కపల్లి మండలం గొల్లగూడెం, గుండాల మండల పెద్దపడిశాల, వంగాల గ్రామాలకు చెందిన ఎంఎస్ఎఫ్, కాంగ్రెస్‌లతో ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి, ఆయా మండలాల అధ్యక్షులు ఎండీ ఖలీల్, నరేందర్‌రెడ్డి, ఎంపపీ సుశీలా రవీందర్‌నాయక్, మాజీ జడ్పీటీసీ మందడి రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్ యాదవ్, ఎంఎంసీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, జిల్లా యువజన నాయకులు గట్టు తేజస్వీ నిఖిల్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి, సర్పంచ్ పాండు యాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీధర్‌గౌడ్, నాగరాజు తదితరులున్నారు.

సమ్మె నోటీసులు అందజేత

భూదాన్‌పోచంపల్లి : పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 2 నుంచి చేపట్టనున్న నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీసభ్యుడు మంచాల మధు అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ బాలశంకర్‌కు సమ్మె నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల యూనియన్ మండల అధ్యక్షుడు సయ్యద్ చాంద్ పాష, కొమ్ము లింగస్వామి, సిర్పంగి యాదగిరి, కె. ఉపేందర్ పాల్గొన్నారు.

ఇస్రోను సందర్శించిన ట్రినిటీ విద్యార్థులు

చౌటుప్పల్ : పట్టణంలోని ట్రినిటీ హైస్కూల్ విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీహరికోటలోని ఇస్రోను మంగళవారం సందర్శించారు. సందర్శనకు విచ్చేసిన విద్యార్థులకు శాస్త్రవేత్తలు ఇస్రో సాంకేతిక రంగం గురించి తెలియజేశారు. చంద్రయాన్ యూపీఎస్ఓ డైరెక్టర్ డాక్టర్ శంకరన్‌తో విద్యార్థులు బేటీ అయ్యారు. చంద్రయాన్, విజయవంతమైన తీరును వివరించారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచే శాస్త్రవేత్తలుగా దేశానికి సేవలందించాలన్న లక్ష్యంతో విద్యాభ్యాసం చేయాలని సూచించారు. సందర్శనకు విచ్చేసిన విద్యార్థుల బృందాన్ని శంకరన్ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లపై కూర్చొని నిరసన

భువనగిరిరూరల్ : ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్స్ జిల్లా కార్యదర్శి కసగోని లలిత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహల్దార్ కార్యాలయం ఎదుట ఆశ వర్కర్లు మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు జ్యోతి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.